క్లుప్తంగా

పరామర్శ

అనుమసముద్రంపేట: కావలియడవల్లిలో గురువారం జరిగిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఏలూరు మాల్యాద్రినాయుడు అత్త విమలమ్మ ఉత్తరక్రియలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. విమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. తొలుత వైఎస్సార్‌సీపీ నాయకుడు ఐతా వెంకటేశ్వర్లును ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జేసీఎస్ కోఆర్డినేటర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, కాటం తిరుపతిరెడ్డి, శ్రీనివాసులునాయుడు, తదితరులు ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



ఉదయగిరి: ఆర్లపడియలోని కోదండరామ స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం నూతన విగ్రహాలకు విశేషాభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతన విగ్రహాలను ఊరేగించారు.

28 నుంచి అంకాళమ్మ తిరునాళ్ల

ఉదయగిరి: గుడినరవ గ్రామదేవత అంకాళమ్మ తల్లి తిరునాళ్ల ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న గడపకుండ ఊరేగింపు, రాత్రికి అమ్మవారి గ్రామోత్సవం, 29న పోతురాజు, పాప ఊరేగింపు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు, 30న ఉదయం ఎడ్ల బండలాగుడు పోటీలు, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం బండ్ల పొంగళ్లు, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

సచివాలయం తనిఖీ



అల్లూరు: అల్లూరు-1 సచివాలయాన్ని తహసీల్దార్ కే చంద్రశేఖర్ గురువారం తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల హాజరు, స్పందన అర్జీల పరిష్కారాన్ని పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్ సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వీఆర్వో రహ్మతుల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆవాజ్ కమిటీ సమావేశం



ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని శ్రీహజ్రత్ సుల్తాన్ షహీద్ దర్గా, ఈద్గా కమిటీని ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటే సబబుగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆవాజ్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. వక్ఫ్‌బోర్డు నిర్ణయం మేరకు కమిటీ ఎన్నికకు పట్టణంలోని మసీదుల్లో ఐదు పూటలా నమాజు చేసే వారిని ఓటర్లుగా నమోదు చేయాలని కొందరు , 18 ఏళ్లు నిండిన ముస్లింలను ఓటరుగా నమోదు చేసుకుని కమిటీని ఎన్నుకోవాలని మరికొందరు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తీర్మానాన్ని వక్ఫ్‌బోర్డుకు పంపనున్నట్లు ఆవాజ్ కమిటీ పేర్కొంది.

సమయాన్ని పాటించాలి

చేజర్ల: సచివాలయ సిబ్బంది సమయాన్ని పాటించాలని డీడీఓ రమణయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా వేయాలన్నారు. స్పందన అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు క్షేత్రస్థాయి పనిచేయాలన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత స్పందన అర్జీలను స్వీకరించాలని సూచించారు. నుడా ద్వారా మంజూరైన 1011 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. నాడు-నేడు పనులను జూన్ 12లోగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ విజయలలిత, వైకేపీ ఏపీఎం చీర్ల సుజన, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు..



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): వేసవి తాపంతో దాహార్తిని తీర్చుకునేందుకు వన్యప్రాణులు జనా వాసాల్లోకి వచ్చి ప్రమాదాలకు గురవుతుండడా న్ని చూసి మర్రిపాడు అగ్నిమాపక అధికారి బీ పెంచలయ్య చలించారు. మర్రిపాడు అగ్నిమాప క కేంద్రం వద్ద తన సొంత ఖర్చులతో రెండు నీటి తొట్టెలను గురువారం ఏర్పాటు చేశారు. దీంతో ఆయన్ని జంతు ప్రేమికులు అభినందించారు.

వలంటీర్లు సంక్షేమ సారథులు



ఆత్మకూరులో వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మర్రిపాడు సచివాలయంలో..



నువ్వూరుపాడులో వలంటీర్లకు పురస్కారాల ప్రదానం



చేజర్ల(సోమశిల): దేవరాయపల్లి బిట్-1 సచివాలయంలో..

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రభుత్వం ప్రజలకు ఉత్తమ సేవలందించే సంక్షేమ సారథులైన వలంటీర్లను ప్రోత్సహించేందుకు సేవా పురస్కారాలతో సత్కరించడం సంతోషకరమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ ఎంజీఆర్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకటరమణమ్మ, కమిషనర్ బీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సేవారత్న, సేవామిత్ర పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లకు పురస్కారాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన వలంటీర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. వలంటీర్లలో సేవాభావం, పోటీతత్వం పెంపొందేలా సీఎం వైఎస్ జగన్ పురస్కారాలు అందజేయడం మంచి పరిణామమన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వలంటీర్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించి సీఎం అండగా నిలిచారన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురు అనారోగ్య బాధితులు వైద్యఖర్చులకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.15.20 లక్షలు సాయం మంజూరైంది. చేజర్ల మండలం పాడేరుకు చెందిన కిడ్నీ బాధితురాలు సుహాస, మాముడూరుకు చెందిన హజరత్‌రెడ్డి, ఆత్మకూరుకు చెందిన ఎస్ ప్రవీణ్‌రెడ్డి, చల్లా మధుసూదన్, తదితరులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాముడూరు సుధాకర్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ఐవీ రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, నౌషాద్‌బేగం, కామాక్షయ్యనాయుడు, చిన్నపరెడ్డి, జబ్రు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మండలంలోని నందవరం, మర్రిపాడు, బూదవాడ సచివాలయాల్లో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతిభచూపిన వలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న పురస్కారాలు అందజేసి అభినందించారు. మర్రిపాడు సచివాలయంలో సర్పంచ్ బీబీజాన్, సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, ఉపసర్పంచ్ చెన్నపనాయుడు, నందవరంలో సర్పంచ్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, బూదవాడలో సర్పంచ్ హరిబాబు, సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: నువ్వూరుపాడు సచివాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వలంటీర్లకు సేవారత్న పురస్కారాలు అందజేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సుచిత్ర, పంచాయతీ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, వీఆర్వో మాల్యాద్రి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం దేవరాయపల్లి బిట్-1 సచివాలయంలో సేవామిత్ర పురస్కారాలు పొందిన వలంటీర్లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ రమీజా, నాయకులు మస్తానయ్య, పంచాయతీకార్యదర్శి షేక్ వహీదాబీ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి

ఉదయగిరి: వలంటీర్లు బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని జెడ్పీటీసీ మోది రామాంజనేయులుయాదవ్ పేర్కొన్నారు. కొండాయపాళెం సచివాలయంలో సేవా మిత్ర పురస్కారాలు పొందిన వలంటీర్లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు గానుగపెంటపల్లి ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శ్రీరాములు పీఆర్ ఏఈ నందకిషోర్, కార్యదర్శి నాగూర్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: సంక్షేమ పథకాల అమల్లో వలంటీర్ల పాత్ర కీలకమని మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ పేర్కొన్నారు. జలదంకి సచివాలయంలో ఉత్తమ సేవలందించిన వలంటీర్లను సన్మానించి సేవామిత్ర పురస్కారాలు ప్రదానం చేశారు. సర్పంచ్ చలంచర్ల అనూరాధ, ఏపీఎం శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలిగిరి: కృష్ణారెడ్డిపాళెం గ్రామ సచివాలయంలో సేవామిత్ర పురస్కారం పొందిన 18 మంది వలంటీర్లను డిప్యూటీ తహసీల్దార్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సేవారత్న పురస్కారం పొందిన వలంటీర్ తానుపర్తి సుబ్బారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, స్థానిక నాయకులు నలతాటి యాదగిరి, చుండి మనోహర్‌రెడ్డి, గ్రామసచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



కలిగిరి: కృష్ణారెడ్డిపాళెంలో...



ఉదయగిరి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ



జలదంకి సచివాలయంలో..

సొంతింటి స్వప్నం సాకారం

- నియోజకవర్గంలో 24 వేల గృహాలు మంజూరు
- కావలి పట్టణంలోనే 14 వేల మందికి
- జగనన్న కాలనీల్లో శరవేగంగా ఇళ్ల నిర్మాణం



కావలి టౌన్‌లోని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లు

కావలి: కావలి నియోజకవర్గంలో పేదల సొంతింటి స్వప్నం సాకారం అవుతోంది. 14 ఏళ్లుగా కంటున్న పేదల కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిజం చేశారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. కావలి నియోజకవర్గంలోని కావలి పట్టణంతో కావలి, బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాల్లో 24,000 మందికి ఇంటి స్థలాలిచ్చి, ఇళ్లు మంజూరు చేశారు. పేదలకు సొంతిల్లు సాకారం చేసే పవిత్ర యజ్ఞం నిరాటంగా కొనసాగుతోంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 2005లో కావలి పట్టణంలో 6,000 మంది ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారు. ఆ తర్వాత నుంచి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పేదల గూడు గోడు పట్టించుకోలేదు. ఇరుకుగా ఉండే చిన్న అద్దె గదుల్లో పేదలు అనేక అవస్థలు పడుతూ వచ్చారు. ప్రభుత్వాలు తమ బాధలను ఏదో ఒక రోజు పట్టించుకోకుండా పోతాయా అని ఆశతో ఎదురు చూశారు. ఇలా సుదీర్ఘ కాలం పాటు నిరీక్షణ అనంతరం వారి ఆశలు నిజం చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పించింది. అందులో భాగంగా ఒక్క కావలి పట్టణంలోనే 14,000 మందికి, కావలిరూరల్, బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాల్లో 10,000 మందికి ఇంటి స్థలాలు సిద్ధమయ్యాయి. వాటిని వార్డు/గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా అర్హులైన వారికి పట్టాలు పంపిణీ చేశారు. ఒక పక్క లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం పనులు వేగంగా జరిగేలా, మరో పక్క రోడ్లు, డ్రైయినేజీ కాలువలు, తాగునీటి వసతి, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, పాఠశాల తదితర భవనాలు నిర్మాణాలు కూడా జరిగేలా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశారు.

గ్రామాల్లో చారిత్రాత్మక అభివృద్ధి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



మహిళల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు , విలేజ్ హెల్త్‌క్లినిక్, డిజిటల్ లైబ్రేరీలు, తదితరాల ఏర్పాటు ద్వారా చారిత్రాత్మకమైన అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు మండలం సింగనపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. తొలుత గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చారన్నారు. ప్రతి రెండు వేల జనాభాకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే పనిలేకుండా ప్రభుత్వ సేవలు పొందే సౌలభ్యం ప్రజలకు ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తమకు జగనన్న కాలనీల్లో కేటాయించిన నివేశన స్థలాలు గ్రామానికి దూరంగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటీల చైర్మన్లు సోమల మాధవరెడ్డి, నారపరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ గీత, వైఎస్సార్‌సీపీ నాయకులు రేవూరు వేణుగోపాల్ రెడ్డి, నూకంరెడ్డి శేఖర్ రెడ్డి, రమేష్, కోనంకి శ్రీనివాసులు నాయుడు, కలువాయి జనార్దన్‌రెడ్డి, మౌలాలి, మాజీ సర్పంచ్‌లు ముటుకుందు లక్ష్మీరెడ్డి, గోపవరం కాశీరెడ్డి, యర్రగొల్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో రాజకీయ నాయకుల సందడి

బ్రాహ్మణపల్లిలో గురువారం రాజకీయ నాయకుల సందడి నెలకొంది. తమ స్వగృహానికి వచ్చిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన పలు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి రాజకీయాలపై చర్చించారు. సీతారామపురం, వింజమూరు, జలదంకి మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చింతరెడ్డి సుబ్బారెడ్డి, బుడమాల రమేష్‌రెడ్డి, పాలకొలను వెంకటరెడ్డి, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెంగమాంబ సన్నిధిలో సీల్డ్ టెండర్ల నిర్వహణ



దుత్తలూరు: నర్రవాడలోని వెంగమాంబ ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు సీల్డ్ టెండర్లను గురువారం తెరిచారు. జూన్ 11 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న వెంగమాంబ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఐదురోజులు, అనంతరం పదహారు రోజుల పండగ, నెలపొంగళ్ల సందర్భంగా విద్యుద్దీపాలంకరణ ఏర్పాటుకు టెండర్లను పిలిచారు. సంగం మండలం దువ్వూరుకు చెందిన శ్రీ వినాయక హైరర్స్ అండ్ లైటింగ్ నిర్వాహకుడు రూ.12.24 లక్షలకే టెండర్ వేసి దక్కించుకున్నాడు. ఆలయ ఈఓ ఉషశ్రీ, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం సుధీర్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం చాబోలులో అయోధ్య నుంచి తీసుకొచ్చిన కోదండరామస్వామి, సీతా, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కమలేష్‌దాస్ మహరాజ్, హిందూమహాసభ తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమర్ధ రామ్‌దాస్ మహరాజ్, ఆత్మారామ్ మహరాజ్ పర్యవేక్షణలో గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు సురక్షితం



మాట్లాడుతున్న డాక్టర్ ఆయేషా

వరికుంటపాడు: ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు సురక్షితమని వైద్యాధికారిణి ఆయేషా పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో సెక్టారు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సెక్టార్ల వారీగా ప్రగతిని పరిశీలించి ఆరోగ్య, ఆశాకార్యకర్తలకు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులకు అవగాహన కల్పించి ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పులు చేయించుకునేలా చూడాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్యారోగ్యశాఖ లక్ష్యాలను నూరు శాతం సాధించాలన్నారు. నెలసరి నివేదికలు సకాలంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో సీహెచ్‌ఓ రాజశేఖరరాజు, పీహెచ్ఎన్ సుశీలమ్మ, సూపర్‌వైజర్ ఎండీ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

వరికుంటపాడు: విరువూరుకు చెందిన వంగపాడు వెంగబాబు(19) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు..వెంగబాబు బుధవారం నుంచి కనిపించలేదు. కుటుంబ సభ్యులు బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. మద్యం సేవించే అలవాటు ఉండడంతో ఎక్కడో ఒక చోట ఉంటాడని భావించారు. గురువారం కూడా ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. ఈ క్రమంలో గ్రామ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక వైపునున్న చెట్ల మధ్యలో ఓ చెట్టుకు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంగబాబు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేక ఎవరైనా హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించరా అని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టానికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి ఎస్సై బాజిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత రైతులను ఆదుకుంటాం



బాధిత పొగాకు రైతుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: పొగాకు బ్యారెన్లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం క్లస్టర్‌కు చెందిన ఇద్దరు పొగాకు రైతుల బ్యారెన్లతో పాటు పొగాకు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సుమారు రూ.80 లక్షలకుపైగా నష్టపోయిన రైతులు కామాక్షయ్య, హజరత్తయ్యను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఇద్దరు రైతులకు తన సొంత నిధుల నుంచి రూ.లక్ష చొప్పున సాయం అందజేశారు. పొగాకు బోర్డు ద్వారా నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్, కమిషనర్ బల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్ కామాక్షయ్యనాయుడు, శ్రీనివాసులు నాయుడు, కేతా రవి, కొప్పోలు చిన్నపరెడ్డి, నలిశెట్టి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌కే సాధ్యం



దెబ్బతిన్న తూమును పరిశీలిస్తున్న మెట్టుకూరి ధనుంజయరెడ్డి

కొండాపురం: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరి ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొమ్మిలో పార్టీ మండల మాజీ కన్వీనర్ కర్తం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల విన్నపం మేరకు మరమ్మతులకు గురైన కొమ్మి చెరువు రెండో తూమును పరిశీలించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తూము మరమ్మతులకు రూ.8 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక నాయకుడు ఎడ్లపల్లి వెంకటరమణయ్య నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. వాటిని పరిష్కరించుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మెట్టుకూరి అమరజీవిరెడ్డి, మన్నం వెంకటసుబ్బయ్య, పరుచూరి మాల్యాద్రి, విడవలపాటి మాల్యాద్రి, కమలాకర్, డీ మాల్యాద్రి, మాధవయ్య, ఎరజాల మాల్యాద్రి, ఉపసర్పంచ్ ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థులకు పురస్కారాలు



మంత్రి చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు: ఆత్మకూరు డివిజన్ పరిధిలోని బీసీ సంక్షేమ వసతిగృహాల్లో చదివిన ఇద్దరు విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 3, 9 ర్యాంకులు సాధించారు. సంగం మండలం అన్నారెడ్డిపాళెం బీసీ వసతిగృహ విద్యార్థి బీ కోటిభార్గవ్ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించగా, అనంతసాగరం బీసీ వసతిగృహ విద్యార్థి ఎస్‌కే నాయబ్ 9వ ర్యాంకు సాధించారు. అమరావతిలో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్‌కృష్ణ అభినందించి పురస్కారాలను అందజేసినట్లు ఏబీసీడబ్ల్యూ చల్లా శ్రీదేవి తెలిపారు. హాస్టళ్ల వార్డెన్లు శివకుమార్, మల్లేశ్వరి పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

ఆత్మకూరురూరల్: జూన్ 4న పౌర్ణమి సందర్భంగా అరుణాచలం క్షేత్రానికి ఆత్మకూరు డిపో నుంచి ప్రత్యేకంగా సూపర్‌లగ్జరీ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కరీమున్నీసా గురువారం తెలిపారు. జూన్ 3న ఉదయం 8 గంటలకు బస్సు బయల్దేరుతుందని చెప్పారు. బస్సుకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, ఒక్కో టికెట్ ధర రూ.1600గా నిర్ణయించామని తెలిపారు. అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకోవాలనుకునే భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు డీఎం 99592 25645, కండక్టర్ సుబ్బయ్య, 85559 29504 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అన్నదానం

వరికుంటపాడు: స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం అన్నప్రసాద వితరణ చేశారు. అల్లు శ్రీనివాస్, తనూజ దంపతుల కుమారులు అల్లు గిరి, వెంకటేష్ అన్నదానం చేశారు.

ఘనంగా చిరంజీవిరెడ్డి జన్మదిన వేడుకలు

కలిగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్‌కట్ చేసి పంచారు. స్థానిక నాయకులు మాలేపాటి వెంకటేశ్వర్లు, యలకర సతీష్‌బాబు, మెట్టుకూరు కృష్ణజీవి, చుండి కృష్ణారెడ్డి, పొన్నం నాగేశ్వరరావు, చినమాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే పరికోట సర్పంచ్ పర్వతరెడ్డి ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలోని అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదానం చేశారు.

కొండాపురం: జైభీమ్ అధ్యక్షుడు వెంకట్ ఆధ్వర్యంలో కొండాపురంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవిరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఅంబేడ్కర్ ఫోర్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.